

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

**నిజామాబాద్ కామారెడ్డి**

శనివారం 15 ఫిబ్రవరి 2025 5 పేజీలు




# అభివృద్ధికి ఆమడ దూరంలో పల్లెలు



- ఎక్కడ సమస్యలు అక్కడే..
- ప్రత్యేక పాలన'కు 12 నెలలు
- సర్పంచ్‌లు లేక వెలవెలబోతున్న గ్రామాలు
- నిధుల్లేక కుంటుపడుతున్న అభివృద్ధి
- పట్టించుకోని ఇంచార్జిలు
- నలిగిపోతున్న కార్యదర్శులు




**సూర్య కామారెడ్డి**

గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవి కాలం ముగియడంతో ప్రత్యేక అధికారులను నియమించి 12 నెలలు అవుతుంది. గ్రామ పంచాయ తీల్లో సర్పంచ్ లు కనిపించకపోవడంతో గ్రామాల్లో సమస్యలు తిష్ట వేశాయి. గ్రామపంచాయతీ పాలకవర్గాలు లేకపోవడంతో ప్రభుత్వాలు పంచాయ తీలకు నిధులు విడుదల చేయడం లేదు. దీంతో గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోయాయి. ప్రత్యేకాధి కారులు చుట్టపు చూపుగా వచ్చి వెళ్తుండటంతో సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. గ్రామ పంచాయతీ లకు వచ్చిన ప్రత్యేక అధికారులు తమకు ఏమి పట్టనట్లు వ్యవహారి స్తున్నారు. దీనితో సమస్యలు వెక్కిరిస్తున్నాయి. 2లో..

### తెలంగాణలోనే మొట్టమొదటిసారిగా ప్రతి పాఠశాలకు

## చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి నియామకం

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి**

తెలంగాణలోనే మొట్టమొదటి సారిగా ప్రతి పాఠశాల నుండి ఒక చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ను నియమించడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం స్థానిక కళాభారతిలో చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులుగా నియమించబడిన హెడ్ మాస్టర్స్, టీచర్స్ లకు పోక్సో చట్టం పై ఒక రోజు ఓరియన్టేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియమించబడిన ప్రొటెక్షన్ ఆఫీసర్ పాఠశాలలో పిల్లల పట్ల ఎటువంటి లైంగిక దాడులకు గురికాకుండా వాటిని ప్రారంభ దశలోనే అణిచివేసే దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందనీ, వీటిలో భాగంగా జిల్లాలో ప్రతి స్కూల్ నుండి ఒక ప్రొటెక్షన్ ఆఫీసర్ హెడ్ మాస్టర్ లను ఎంపిక చేసి వారికి చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్ విధుల పైన సేఫ్టీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ చిల్డ్రన్స్ ఇన్ స్కూల్ కాన్సెప్ట్‌పై అవగాహన (మిగతా 2లో)



### విద్యార్థులకు నాణ్యమైనటువంటి

## భోజనాన్ని అందించాలి

- **పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి**
- **జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**సూర్య రెంజల్**

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా విద్యార్థులకు నాన మైనటువంటి భోజనాన్ని అందించాలని జిల్లా (మిగతా 2లో)



## మొక్కలను కాపాడే బాధ్యత అధికారులదే

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి**

ప్రతీ శుక్రవారం వాటరింగ్ డే కార్యక్రమాన్ని తప్పని సరిగా నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం రోజున స్థానిక కళాభారతి ముందుగల మొక్కలకు నీటిని పోశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతీ శుక్రవారం (మిగతా 2లో)



# అభివృద్ధికి ఆమడ దూరంలో పల్లెలు

**సూర్య కామారెడ్డి**

గతేడాది ఫిబ్రవరి 1వ తేదీన పంచాయతీ పాలకవర్గాల గడువుముగిసింది. 2వ తేదీన గ్రామపంచాయతీలకు ప్రత్యేకాధికారులను ప్రభుత్వం నియమించడంతో బాధ్యతలు స్వీకరించారు. మండలాలు, గ్రామాలకు దాదాపు గెజిటెడ్ అధికారులనే ప్రత్యేకాధికారులుగా నియమించారు. ఏడాదిగా ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుండటంతో గ్రామాల అభివృద్ధి కి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేయడం లేదు. దీంతో సమస్యలు పేరుకుపోయి, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత డిసెంబర్ వరకు ఇంటి పన్నుల వసూళ్లతోనే పంచాయతీలపరిపాలన కొనసాగింది. కార్మికుల వేతనాలు సైతం పన్నుల వసూళ్లతోనే చెల్లించారు. జనవరి నుంచి ప్రభుత్వం నేరుగా కార్మికుల ఖాతాల్లో వేతనాలు జమ చేస్తోంది. పన్నుల రూపంలో వచ్చిన నిధులతోనే జీపీల్లోని పారిశుధ్య పనులు, క్లోరినేషన్,వీధిలైట్లు. ఇతర పనులు చేస్తున్నారు.

## పట్టించుకోని ఇంచార్జిలు

ఇంచార్జి అధికారులు పంచాయతీ బాధ్యతలను స్వీకరించిన జీపీలను పట్టించుకోవడం వ్యక్తమవుతున్నాయి. ఒక్క రోజు కూడా గ్రామాలను తనిఖీ చేయలేదనే గుసగుస వినిపిస్తోంది. గ్రామాల స్థితిగతులు, అభివృద్ధి. పన్నుల వసూలు లాంటి వ్యవహారాలను పట్టించుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరి పంచాయతీ ఎన్నిక ఏర్పాట్లనైనా సరిగా చేస్తారో..? లేదో..?వేచి చూడాలి.

## ఎన్నికలు ఎప్పుడో...

గ్రామ పంచాయతీ ఎన్నికలునిర్వహించే అవకాశాలు ఇప్పుడప్పుడు కనిపించడం లేదు. ఐదేండ్లకోసారి ప్రభుత్వం గ్రామ పంచాయతీ, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాలకవర్గాల గడువకు ముందే ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. పంచాయతీ పాలక వర్గాల గడువు ముగింపునకు రెండు నెలల ముందే రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు జరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో అప్పటికప్పుడు జీపీ ఎన్నికల నిర్వహణ అసాధ్యమని తాత్కాలికంగా వాయిదా వేసి ప్రభుత్వం, ప్రత్యేకాధికారులను నియమించింది. 6నెలల్లోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా మరోనెలలపాటు ప్రత్యేక పాలనను పొడిగించింది. ప్రస్తుతం ఏడాది పూర్తయి ఇటీవలే ప్రభుత్వం నుంచి జీపీ ఎన్నికలపై స్పష్టత వచ్చింది. మండల పరిషత్, జిల్లా పరిషత్ పాలకవర్గాల పాలన గతేడాది జూలైలో ముగిసింది.గ్రామాల్లో ప్రజాప్రతినిధుల పాలన లేకపోవడంతో తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రత్యేకాధికారుల నిర్లక్ష్యం మూలంగా అందకుండా పోతున్నాయని విమర్శిస్తున్నారు. రూ. కోట్లలో బకాయిలు గ్రామ పంచాయతీలకు సుమారురూ. కోట్లలో బకాయిలు పెండింగ్లో ఉన్నాయి. గ్రామాల్లో సీసీ రోడ్లు, వీధిలైట్లు, తాగునీటి పైపులైన్ లీకేజీలకు మరమ్మతులు, పారిశుధ్య పనుల లాంటి పనులను కార్యదర్శులు,మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు చేపట్టారు.ప్రభుత్వం నుంచి నిధులు మంజూరుఅవుతాయనే ఆశతో గ్రామాల్లో పనులు చేయగా ఏడాది దాటినా నేటికీ వారికి బిల్లుల చెల్లింపు జరగలేదు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బులు వడ్డీకి తీసుకొచ్చిగ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తే ఇప్పటి వరకు బిల్లులు.రాలేదని వాపో తున్నారు. ప్రభుత్వం. తక్షణమే స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతున్నారు.

## ఆశావహుల ఎదురుచూపు

జీపీ ఎన్నికలు ఎప్పుడెప్పుడా అని ఆశావహులు ఎదురు చూస్తున్నారు. ఎన్నికల ఏర్పాట్లకు యంత్రాంగం సన్నద్ధమై ఉంది. ఇప్పటికే ఓటర్ల తుది జాబితా ప్రకటించి బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేశారు. సర్పంచ్ అభ్యర్థుల గుర్తులను సైతం కేటాయించి బ్యాలెట్ పేపర్లను ముద్రించారు. ఫిబ్రవరి చివరి వారంలోపు ఎన్నికలు ఉంటాయని భావిస్తున్నప్పటికీ బీసీ రిజర్వేషన్లపై ఇంకా స్పష్టత రాకపోవడంతో ఆలస్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నట్లు సమాచారం. మార్చి, ఏప్రిల్ నెలలో పదో తరగతి, ఇంటర్ పరీక్షలు ఉండటంతో ఎన్నికలను ప్రభుత్వం మే నెలలో నిర్వహిస్తారని చర్చించుకుంటున్నారు. జీపీ ఎన్నికల ముందే జిల్లా, మండల పరిషత్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది.

# తెలంగాణలోనే మొట్టమొదటిసారిగా ప్రతి పాఠశాలకు చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి నియామకం

*(మొదటి పేజీ తరువాయి)*

కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా మొట్టమొదటగా కామారెడ్డి జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ కి యునిసెఫ్ వారి సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. పోక్సో చట్టం గురించి ఆ చట్టంలో నిర్దేశితమైన బాధ్యతల గురించి వివరించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలలో సమస్యలు తలెత్తినప్పుడు వాటిని సమర్థవంతంగా పరిష్కరించే పరిజ్ఞానం హెడ్ ఆఫ్ ది ఇన్స్టిట్యూషన్స్ కి ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.వివిధ రకాల వేధింపుల గురించి వివరించడం జరిగింది. జిల్లాలో సమర్థవంతమైన పాఠశాలలను తయారు చేసే దిశగా ప్రతి పాఠశాలలో సిబ్బందికి చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతున్నదని తెలిపారు. పోక్సో చట్టం పై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగిఉండాలనై తెలిపారు. సీసీ టీవీ కెమెరాల పనితీరును ,అన్ని ప్రదేశాలలో కవరేజ్ ఉండే విధంగా చర్య తీసుకోవాలని సూచించారు. విద్యార్థిని లకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి వివరించాలని తెలిపారు. వేధింపుల సంఘటనలు జరిగినప్పుడు అట్టి విషయాన్ని రిపోర్ట్ చేసే విధంగా విద్యార్థిని లకు అవగాహన కల్పించాలని తెలిపారు. ముఖ్యంగా కంప్యూటర్ ల్యాబ్, వరండాలలో సీసీ టీవీ లను ఏర్పాటుచేయాలని సూచించారు. విద్యార్థిని లను స్వంత పిల్లల్లాగ చూడాలని తెలిపారు. అవగాహన కార్యక్రమాలంలో ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని తెలిపారు. పాఠశాలల్లో ఈ చట్టాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి సుమారు 500 మంది హెడ్ మాస్టర్ లకు, ఉపాధ్యాయులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సి.డబ్ల్యు,సి. మెంబర్ స్వర్ణలత మాట్లాడుతూ, ఆడపిల్లలు హింసకు గురికాకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, యునిసెఫ్ రిసోర్స్ పర్సన్ దేవిడ్ రాజ్, రెసిడెన్షియల్ పాఠశాలల హెడ్ మాస్టర్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు పలువురు హెడ్ మాస్టర్స్, ఉపాధ్యాయులకు బ్యాడ్జెస్ లను కలెక్టర్ పంపిణీ చేశారు.

## మున్సిపల్ పరిధిలోని పార్కులలో వాటరింగ్

# నిరంతర ప్రక్రియ



**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి మున్సిపల్ పరిధిలో శానిటేషన్, పార్క్ లో నిర్వహణ, వాటరింగ్ కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని పంచముఖి హనుమాన్ కాలనీ లోని పార్క్ ను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. తొలుత పార్కు ను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ, పట్టణంలో పార్కు లను అభివృద్ధి పరచాలని, పిల్లలు ఆడుకునేందుకు పరికరాలు ఏర్పాటు చేయాలని, ఓపెన్ జిమ్ లు ఏర్పాటుచేయాలని తెలిపారు. పార్క్ లలో మొక్కలు నాటి సంరాక్షించాలని, గతంలో నాటిన మొక్కలకు వాటరింగ్ నిర్వహించాలని తెలిపారు. పార్కుల అభివృద్ధికి ఆయా వార్డుల్లోని వెల్ఫేర్ అసోసియేషన్, సీనియర్ సిటిజన్స్ ల సహకారం తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ అధికారులు పార్కుల అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని, షేడ్ కోసం గ్రీన్ నెట్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణ రోజు వారీ నిర్వహించాలని, పట్టణంలో చెత్త కుప్పలు కనబడుతున్నాయని తెలిపారు. పట్టణాన్ని సుందరంగా ఉంచే విధంగా ప్రణాలికలు తయారు చేయాలని అన్నారు. మోడల్ పార్కు లను తయారు చేయాలని, పార్కు ల వద్ద విద్యుత్ బల్బ్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టణంలో మున్సిపల్ ద్వారా చేపడుతున్న శానిటేషన్ పనులు, వాటరింగ్, పార్కుల అభివృద్ధి పనుల వివరాలు రోజు వారీ సమర్పించాలని తెలిపారు. అనంతరం పార్క్ లో కలెక్టర్ మొక్కను నాటి, నీళ్ళు పోశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, డిప్యూటీ ఈఈ వేణుగోపాల్, ఏఈ శంకర్, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైనటువంటి భోజనాన్ని అందించాలి.

*(మొదటి పేజీ తరువాయి)*

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. శుక్రవారం రెంజల్ మండలంలోని బాలికల మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను మరియు కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూం లను పరిశీలించి సదుపాయాలను గమనించారు. బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యత, సరుకుల స్టాక్ ను పరిశీలించారు.పాఠశాలలో 418 మంది విద్యార్థినులు కొనసాగుతున్నారని, పాఠశాలకు కొత్త బియ్యం నిల్వలు కేటాయించినందుకు,వంట వండిన సమయంలో అన్నం కొంత మెత్తగా అవుతోందని పాఠశాల ప్రిన్సిపాల్ అర్షియా నజమ్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన కలెక్టర్ సివిల్ సప్లైస్ డీ.ఎం కు ఫోన్ చేసి పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లకు ఎంఎల్ఎస్ పాయింట్ల ద్వారా పాత బియ్యం నిల్వలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తాజా కూరగాయలు వినియోగించాలని, ఈగలు, దోమల బెడద లేకుండా పాఠశాల సముదాయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థినులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రావణ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవికుమార్, వసతి గృహ వార్డెన్, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## మొక్కలను కాపాడే బాధ్యత అధికారులదే....

*(మొదటి పేజీ తరువాయి)*

మొక్కలకు నీటిని పోయాలని, ముఖ్యంగా ఎండ తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా నాటిన మొక్కలు, చెట్లకు నీటిని పోయాలనీ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని పార్క్ లు, మీడియన్, రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలకు వాటరింగ్ చేయాలని మున్సిపల్ సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, డిప్యూటీ ఈఈ వేణుగోపాల్, ఏఈ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**- ఏర్పాట్లు పూర్తిస్థాయిలో ఉండాలి**

**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**సూర్య రెంజల్**



నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలతో కూడిన శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలను పురస్కరించుకొని వసతులను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తనిఖీ చేపట్టారు. శుక్రవారం రెంజల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న వసతులను, ర్యాంప్, టాయిలెట్స్, విద్యుత్ సరఫరా, నీటి వసతి ఇత్యాది సదుపాయాలను పరిశీలించారు. ప్రతిపాదిత పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా సాఫీగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు వేర్వేరుగా పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయగా, లోటుపాట్లు లేకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు – మన బడి కింద ఇటీవలే నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల విద్య బోధన తీరుపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసిల్దార్ శ్రవణ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవికుమార్, ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నేరగాళ్ల హింసలు సహించం..బార్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ హెచ్చరిక

## - న్యాయమూర్తి పై దాడికి నిరసన గా విధులు బహిష్కరించిన న్యాయవాదులు

**సూర్య ఇందూర్ :**

నేరాలలో నేర నిరూపణ అయిన దోషులు న్యాయమూర్తుల పట్ల హింస ప్రవృత్తితో ప్రవర్తించడాన్ని సహించబోమని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ హెచ్చరించారు.రంగారెడ్డికోర్టులో అ దనపు జిల్లా న్యాయమూర్తిగా విధుల ు నిర్వహిస్తున్న హరిష పై ఒక కేసులో నేర నిర్ధారణ అయిన దోషి ఒక వస్తువుతో దాడికి పాల్పడడం ఆందోళనకరమని ఆయన అన్నారు సదరు నేర ఘటనను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ పిలుపు మేరకు జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ సమావే శపు హాల్ లో నిర్వహించిన అత్యవసర సమావేశ ంలో ఆయన మాట్లాడారు. భవిష్యత్ లో ఇలాంటి నేరపూరిత ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళ న్యాయమూర్తి పై దాడి న్యాయవ్యవస్థ పై దాడిగా ఆయన అభివర్ణించారు. న్యాయవ మూర్తులకు అండగా న్యాయవాద సమాజం




ఉంటుందని అన్నారు. న్యాయ మూర్తులు, న్యాయవాదులు తమ పరిధిలో న్యాయం సమపాళ్లలో అందే విధంగా శ్రమిస్తారని పేర్కొన్నారు. న్యాయస్థానాలలో నేర న్యాయ విచారణకు హాజరయ్యే నేర చరితగల ముద్దా యిల పట్ల కోర్టు భద్రత సిబ్బంది తగు జాగ్రతలతో వ్యవహరించాలని జగన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నేరమయ ముద్దాయిల పట్ల ముందస్తుగా సమాచారం తీసుకుని కోర్టులోకి భద్రత సిబ్బంది అనుమతించాలని తెలిపారు. సీనియర్ న్యాయవాదులు ఎర్రం గణపతి, తుల గంగాధర్,గంగ ప్రసాద్,ఆశ నారాయణ, మద్దెపల్లి శంకర్ లు మాట్లాడుతు న్యాయమూ ర్తులు తమ విధినిర్వహణలో చట్ట ప్రకారమే వ్యవహరిస్తారని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న న్యాయవాదుల ఏకాభిప్రాయం మేరకు శుక్రవారం కోర్టుల విధులకు హాజరుకాకుండా నిరసన వ్యక్తం చేశారు. సమావేశంలో బార్ ఉపాధ్యక్షుడు పెండెమ్ రాజు,కార్యదర్శి సురేష్ దొన్పల్, న్యాయవాదులు దీపక్ మానిక్ రాజు, , బాగిర్తి సాయిరెడ్డి, సదానంద్ గౌడ్,రత్నాకర్ రెడ్డి, విగ్నేష్,తదితరులు పాల్గొన్నారు

**ఇంచార్జి జిల్లాజడ్జికి వినతిపత్రం...**

జిల్లాకోర్టు ప్రాంగణంలోని రెండవ అంతస్తులోని ఒక కోర్టు గది వద్ద అపరిచిత వ్యక్తుల చర్యలు అపాయకరంగా ఉన్నాయని,న్యాయమూర్తిని లక్ష్యంగా చేసుకొని జరుగుతున్న నిమ్మకాయలు,పసుపు, కుంకుమ చల్లే చర్యలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని బార్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ ఇంచార్జి జిల్లాజడ్జి కనక దుర్గ కు వినతి పత్రం అందజేశారు.

# శానిటరీ ప్యాడ్స్ పంపిణీ

**సూర్య మోర్తాడ్**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోని తొమ్మిదవ, పదవ తరగతి విద్యార్థినిలకు శుక్రవారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 100 మంది కి శానిటరీ ప్యాడ్స్ ను పంపిణీ



చేశారు. అనంతరం క్లబ్ అధ్యక్షులు గోపిడి సత్యనారాయణ మాట్లాడుతూ ఆరోగ్యపరంగా శానిటరీ పాడ్స్ వాడటం అలవాటు చేసుకోవాలన్నారు. ఆరోగ్యరీత్య ఎలాంటి సమస్యలు రావన్నారు. ప్రతి ఒక్కరు తప్పకుండా వాడుతూ, తోటి స్నేహితులు వాడేటట్లు తమ వంతుగా ప్రయత్నం చేయాలన్నారు. ఇకముందు పాఠశాల పరిధిలో ఏవైనా సమస్యలు ఉంటే లైన్స్ క్లబ్ సభ్యులకు సమాచారం ఇచ్చినట్లయితే తప్పకుండా క్లబ్ తరపున సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. విద్యార్థినీలకు శానిటరీ ప్యాడ్స్ అందించడంపై ఇటు విద్యార్థులు, అటు ఉపాధ్యాయ బృందం క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పబ్బ సంజీవ్, ప్రోగ్రాం చైర్మన్ మామిడాల మనోహర్, వాంకరి శ్రీనివాస్, బోగ లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

# సంతాప సభ గోడ పత్రాల ఆవిష్కరణ

**సూర్య రెంజల్**

ఈనెల 17వ తేదీన ఆదర్శ కమ్యూనిస్టు,విప్లవ కారకుడు కామ్రేడ్ యాదగిరి అన్న సంతాప సభలను నిర్వహించనున్నట్లు సిపిఐ ఎంఎల్ ప్రజాపంద మాస్ లైన్ మండల కార్యదర్శి పుట్టి నాగన్న అన్నారు. శుక్రవారం రెంజల్ మండలంలోని బూర గ్రామంలో సంతాప సభ కార్యక్రమ గోడ పత్రాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఆదర్శ కమ్యూనిస్టు, విప్లవకారుడు కామ్రేడ్ యాదగిరన్న సంతాప సభను నిర్వహించడం జరుగుతుంది. గత 54 సంవత్సరాలు పార్టీకి పనిచేశాడని, సహా కష్టజీవుల ఆశాజ్యోతి కామ్రేడ్ యాదగిరి నిజాంసాగర్ నీళ్లు, సింగూర్ ప్రాజెక్ట్, నిజాంషుగర్ ఫ్యాక్టరీ పై కార్మికుల వేతనాలు, బీడీ కార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి చేశారన్నారు. అలీ సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ను ఆనాటి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తో కలిసి అలీ సాగర్ నీళ్ల కొరకు అనేక పోరాటాలు చేశారు.సింగూర్ నీళ్ల ఇందూర్ హక్కు అనే నినాదం పై ముందుకు తీసుకు వెళ్లిన వ్యక్తి యాదగిరి అన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పార్వతి రాజేశ్వర్, ఒడ్డెన్న,షేక్ నసీర్,గంగాధర్, గోపాల్, పోశెట్టి, లక్ష్మణ్,పోశెట్టి,సాయిలు,సుదర్శన్ గౌడ్, హమీద్ సంతోష్, కటిక మౌల కార్యకర్తలు పాల్గొన్నారు.



# మానవత్వం చాటిన టూ వీలర్స్ అసోసియేషన్ సభ్యులు

**సూర్య కామారెడ్డి**

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలానికి చెందిన మెకానిక్ ఆసిఫ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం



తెలియగానే కామారెడ్డి టు వీలర్ అసోసియేషన్ అధ్యక్షులు పరిహార కిరణ్ ఆధ్వర్యంలో ఆసిఫ్ కు 25 వేల రూపాయలు మెకానిక్ టూవీలర్ అసోసియేషన్ నుండి ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగిందని అధ్యక్షులు పరిహారం కిరణ్ తెలిపారు. టు వీలర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ మాతో ఒక మంచి మిత్రుడు గా ఉండి అనారోగ్యంగా బాధపడుతున్నారని తెలియగానే మాచారెడ్డి గ్రామానికి వెళ్లి తన నివాసంలో ఆయనకు ధైర్యం చెప్పి మరియు ఆయన కుటుంబానికి ధైర్యంగా ఉండాలని మీకు మేము అండగా ఉంటామని ఆసిఫ్ మా అందరి మిత్రుడు అని యూనియన్ సభ్యులు కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో కామారెడ్డి టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# యూపీఎస్ కు వ్యతిరేకంగా యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరణ

**బిచ్కుంద సూర్య**

ఆకామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మండలకేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున ఉపాధ్యాయ బృందం యుద్ధభేరి పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా సీపీఎస్ఈయూ అధ్యక్షుడు కుంట్ల ఎల్లారెడ్డి మాట్లాడుతూ 2004 నుండి నియామకం పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు ఓల్డ్ పెన్షన్ తొలగించి కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను అమలులో తేవడం జగిరిందని, ఇప్పుడు మళ్ళీ నూతనంగా యూనిఫైడ్ పెన్షన్ స్కీంను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని, దానిని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని కోరడం జరిగింది. ఆ యూనిఫైడ్ పెన్షన్ స్కీం మన తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా, మేనిఫెస్టో లో పెట్టిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఓల్డ్ పెన్షన్ స్కీం ను వెంటనే అమలు చేయాలని వచ్చే నెల అనగా మార్చి రెండవ తేదీన ఇందిరా పార్క్ వద్ద చలో ధర్నా కార్యక్రమం తలపెట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఈ చలో ధర్నా కార్యక్రమాన్ని రాష్ట్రంలోని సీపీఎస్ ఉపాధ్యాయులు అందరూ పాల్గొని విజయవంతం చెయ్యాలని పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్, బిచ్కుంద మండల అధ్యక్షుడు శేఖ్ అహ్మద్, జిల్లా బాధ్యులు గంగారాం, ఎస్టీయీ యూనియన్ మండల అధ్యక్షులు శేఖ్. ఖయ్యూమ్, మండలం ఇతర సీనియర్ ఉపాధ్యాయులు బ్రహ్మానందం, అర్. సంతోష్, అన్వార్ గోరి, యన్. శ్రీనివాస్, కే.విజయ్, నాగనాథ్, సంఘమేశ్వర్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# పుల్వమా ఉగ్ర దాడిలో అమరులైనవారికి నివాలులు అర్పించిన వాకర్స్.

**సూర్య ఇందూర్ :**

పుల్వామా ఉగ్ర దాడిలో అమరులైన భారత మాత వీర సుపుత్రులకు నిజామాబాదు వినాయక నగర్ లో గల తెలంగాణ అమర వీరుల పార్క్ లో రెండు నిముషాలు మౌనం పాటించి నివాలులు అర్పించారు. ఈ కార్యక్రమం లో మాజీ CRPF జవాన్ దత్తద్రి.బీజేపీ రూరల్ మండల అధ్యక్షుడు పాల్గ జగన్ రెడ్డి,ఆయుష్ పురుషోత్తం, డాక్టర్ ప్రవీణ్. బాల్ రెడ్డి. చిన్న రెడ్డి, వెంకటేష్ గౌడ్. మరియు పార్క్ లో నిత్యం వాకింగ్ చేసే వాకర్స్ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ప్రారంభమైన అపురూప శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**సూర్య మాక్లూర్**

మండలంలోని అడవి మామిడిపల్లి గ్రామంలో శ్రీ అపురూప వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమ య్యాయి. బ్రహ్మోత్సవాల ప్రారంభం సందర్భంగా మూలవిరాట్‌కు అభిషేకం,అలంకార సేవా, తిరువారధనం పూర్తి చేశారు.సాయంత్రం 6:00 గంటలకు శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం,విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవచనం,రక్షా బంధనం, మృత్స్య గాహనం, అంకురా ర్పణం,గరుడ పట ఆదివాసం,తీర్థ ప్రసాద గోష్ఠ పూర్తి చేసి పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఆలయ చైర్మెన్ అమృత లత, రామ దేవి, ప్రభ,వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి,గడుగు గంగాధర్,ప్రత్యేక పూజలు చేశారు.బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని రాత్రి భక్తి గీతాలు,మహా మంగళహారతి చేపట్టారు.అర్చకులు,భక్తులు పాల్గొన్నారు.

# భేటీ బచావో భేటీ పడవో - మహిళలకు అవగాహనా

**సూర్య - మోపాల్.**

జిల్లా మహిళ సాధికారిత, జిల్లా బాలల సంక్షేమ శాఖ, మహిళా, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల శాఖ, ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడవో కార్యక్రమాన్ని నిర్వహించారు. నిజామాబాదు జిల్లా, నిజామాబాదు ప్రాజెక్టు ఆధ్వర్యంలో మోపాల్ మండల్, బోర్గం (పీ ) అంగన్ వాడి సెంటర్, జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి ఎచ్ ఈ డబ్ల్యూ జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ స్వప్న మాట్లాడుతూ జాతీయ బాలిక దినోత్సవాన్నీ పురస్కరించుకొని ఈ సంవ త్సరం యొక్క థీమ్ ను ఉద్దేశించి ఎంప వరింగ్ ద గర్ల్స్ ఫర్ బ్రైట్ ఫ్యూ చర్ అంటు భేటీ బచావో భేటీ పడవో ఐదు ఉద్దేశాలను తెలుపుతుందని వివరించారు. ఆడపిల్లల యొక్క లింగ నిష్పత్తి ని పెంచడం, లింగ నిష్పత్తి ని తగ్గడలను అరి కట్టాలని అన్నారు. ఆడపిల్లలు, మగపిల్లలు సమాజము లో సమానమని తెలుపుతూ ఇద్దరికీ కూడ మానవ హక్కులు ఉన్నా యని తెలిపారు. శిశు భృణ హత్యలు జరగకుండా వాటిని తగ్గించడం ప్రతి ఒక్క రు కృషి చేయాలన్నారు. ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యం ఎందుకు తగ్గుతుం ది అంటే చిన్న తనములోనే పెండిళ్ళు చేయడం ద్వారా భృణ హత్యల కు పాల్పడడం ద్వారా అఘాత్యాల వల్ల ఆడపిల్లలు మరణాలు ఎక్కువ అవుతు న్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శంకర్, మెడి డికల్ ఆఫీసర్ సంతోష్. ఉపాధ్యాయులు, అంగన్ వాడి టీచర్లు రాజ్యలక్ష్మి, సువర్ణ, లావణ్య, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన లారీ పలువురికి గాయాలు ఆసుపత్రికి తరలింపు

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక టేక్రియాల్ గ్రామం వద్ద ఉదయం 10:30 గంటల సమయంలో నిజాంబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు



ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్సు నిజాంబాద్ నుంచి కామారెడ్డికి 15 మంది ప్రయాణికులతో వస్తుంది. వెనుక నుంచి వస్తున్న టెక్నికల్ బైపాస్ బ్రిడ్జి కింద రోడ్డు పనులు జరుగుతుండడంతో యూటర్న్ తీసుకొని వెళ్తున్న బస్సు ను నిజామాబాద్ నుంచి వస్తున్న లారీ నంబర్ ఆర్ జె 11జి బి 0425 నెంబర్ గల లారీ బస్సును మధ్యభాగంలో ఢీకొంది ఈ సంఘటనలో బస్సుకు బలంగా ఢీకొనడంతో బస్సు పూర్తిగా డ్రైవర్ రాములు తోపాటు బస్సులో ప్రయాణిస్తున్న ఎనిమిది మందికి గాయా లు అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న దేవునిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ తో పాటు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా మిగతా వారికి స్వల్ప గాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు.ఎలాంటి ప్రాణా నష్టం జరగలేదని అన్నారు. ఈ విషయమై దేవునిపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నూతనంగా నియమితులైన RTA (నాన్ ఆఫీసియల్) సభ్యులకు అభినందనలు

- ప్రజల రవాణా పరమైన సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలి
- రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పై అవగాహన కల్పించాలి
- RTA(నాన్ ఆఫీసియల్) సభ్యుల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: 23**

నూతనంగా నియమితులైన %=ూా% (నాన్ ఆఫీసియల్) సభ్యులకు మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు తెలిపి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా నియమైకమైన వారితో సమాచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 24 మందికి %=ూా% సభ్యులుగా అధికారిక నియామక పత్రాలు వచ్చాయని, మిగిలిన వారికి కూడా త్వరలోనే అధికారిక ఉత్తర్వులు వస్తాయని తెలిపారు. జిల్లాల్లో స్థానిక నాయకత్వం సలహా సూచనల మేరకు నేరుగా మీ వద్దకే నియామక పత్రాలు వచ్చాయని %=ూా% సభ్యులతో మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కొత్తగా నియామకైమైన %=ూా% సభ్యులు రవాణా శాఖ గౌరవాన్ని అభివృద్ధిని ప్రజల సౌకర్యార్థం రవాణా సేవల్లో వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రవాణా శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలు ట్రాఫిక్ అవేర్నెస్ కార్యక్రమాలు తదితర అంశాలను స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ వివరించారు. రవాణా శాఖ విధులు మోటారు వాహనాల చట్టం రిజిస్టరేషన్ ,పన్ను వసూలు , లైసెన్స్ ,ఫిట్నెస్ , తనిఖీలు ,రోడ్ సేఫ్టీ ,పొల్యూషన్ కంట్రోల్ , మీ సేవా యాప్ (టి యాప్ ) ,ఆర్టీఏ ఎం వాలెట్ , నవంబర్ 16 నుండి అమలు చేస్తున్న ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ ,వెహికిల్ స్క్రాప్ పాలసీ ,%ూా% నుండి %ు+% గా మార్పు ,ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్స్ , వాహనాల ట్రాకింగ్ పరికరాలు , ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్ , తెలంగాణ ఏర్పడిన తరువాత మొదటిసారి రవాణా శాఖకు లోగో ఏర్పాటు ,రోడ్డు భద్రత రవాణా శాఖ మొదటి ప్రాధానత్య తదితర అంశాలను %=ూా% నాన్ అఫిసియో సభ్యులకు వివరించారు. గతంలో రోడ్ సేఫ్టీ వీక్ ఉండేదని దానిని నెల రోజుల పాటు జాతీయ రోడ్డు భద్రత మాసొత్స వాలులో భాగంగా నెల రోజుల పాటు ప్రతి జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. రాష్ట్రంలో మొదటిసారి యూనిసెఫ్ సహకారంతో నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో గవర్నర్ చేతుల మీదుగా చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ప్రారంభించారు. రోడ్డు సేఫ్టీ మీద మీ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించడానికి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

జిల్లాలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ,రవాణా శాఖ అధికారి సభ్య కార్యదర్శి గా %=ూా% మెంబెర్స్ సభ్యులుగా ఉంటారని తెలిపారు. కొత్తగా ఎన్నికైన సబ్యులు నిత్యం ప్రజలతో మమేకమవుతూ రోడ్డు భద్రత లో భాగంగా ప్రయాణికుల ప్రయోజనం చేకూర్చడానికి ప్రమాదాలు తగ్గించడానికి రోడ్డు భద్రత చొరవలు ప్రజా రవాణా సేవలను మెరుగుపరచడం కోసం పని చేయాలి. పర్యావరణ అనుకూల రవాణా ప్రోత్సహించడం సుస్థిర రవాణా పద్ధతులు పర్యావరణ సమస్యల పై తమ అభిప్రాయాలు తెలియజేస్తారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజకీయాల్లో ఏదైనా బాధ్యత వచ్చినప్పుడు ప్రజలు జ్ఞాపకం ఉంచుకునేలా పని చేయాలని సూచించారు. రవాణా శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్ పార్క్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. 63 రవాణా శాఖ కార్యాలయాల్లో 31 కార్యాలయాలకు భవనాలు కట్టాల్సి ఉందని ,8 ప్రాంతాల్లో రవాణా శాఖ కార్యాలయాలకు స్థలాలు ఉన్నాయని ఇతర కార్యాలయాల్లో స్థలాల కోసం జిల్లా కలెక్టర్ ,స్థానిక శాసన సభ్యులతో సమన్వయం చేసుకుంటూ ల్యాండ్ కేటాయించేలా చొరవ తీసుకోవాలని సూచించారు. సభ్యులు రవాణా శాఖ గౌరవాన్ని పెంచేలా పని చేయాలన్నారు. వారానికి రెండు స్కూల్ లలో ట్రాఫిక్ అవేర్నెస్ పై అవగాహన కల్పించాలని సూచించారు. రవాణా శాఖ అధికారులతో సత్సంబంధాలు కొనసాగించాలన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని మొదట హాస్పిటల్ కి తీసుకెళ్లిన వారికి ఇచ్చే 5 వేల పారితోషికం వారికి అందేవిధంగా చొరవ తీసుకోవాలి. మీరు మంచి పేరు తెచ్చుకోవాలి సంస్థ కు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్,రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ , జెటిసి లు శివ లింగయ్య , చంద్రశేఖర్ గౌడ్ , %=ూా% మెంబెర్స్ పాల్గొన్నారు.

# కొర్ర మీను చేపల పెంపకం - తీసుకోవలసిన జాగ్రత్తలు

**సూర్య - మోపాల్, 02.**

కొర్రమీను చేపల పెంపకం లాభదాయకమైన వ్యవసాయ విధానం. అయితే, అధిక దిగుబడి కోసం కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు పాటించాలి.

1. సరైన వాతావరణం నీటి నాణ్యత

కొర్రమీను చేపలు 25-30 ఉష్ణోగ్రత వద్ద మెరుగుగా పెరుగుతాయి.

నీటి pH స్థాయి 6.5-8.5 మధ్య ఉండాలి.

నీటిలో ఆమ్లజని (Oxygen) సరిపడా ఉండేలా ఏరియేషన్ (aeration) చేయాలి.

2. సరైన మట్టిని ఎంచుకోవడం

చేపల పెంపకం కోసం తగినట్టుగా మట్టి గుంతల పూకూరు లేదా కాంక్రీట్ ట్యాంకులు ఉపయోగించాలి.

గుంటల లోతు 3-5 అడుగులు ఉండేలా చూసుకోవాలి.

3. మరిగించిన చేప పిల్లల ఎంపిక

మంచి నాణ్యత కలిగిన హైబ్రిడ్ లేదా పురుష లింగపు (%ఎశీఅశీ-ంవఇ%) చేప పిల్లలని ఎంపిక చేసుకోవాలి.

అధిక వృద్ధికి వీటిని 1-2 గ్రాముల బరువుతో వదలడం ఉత్తమం.

4. మేత (ఫీడ్) %ం% పోషకాలు

అధిక ప్రోటీన్ ఉన్న తగిన మేతను (30-35% ప్రోటీన్ కలిగిన ఫీడ్) అందించాలి.

రోజు రెండుసార్లు లేదా మూడుసార్లు మోతాదుగా ఆహారం పెట్టాలి.

మేత వృధా కాకుండా నియంత్రణ పాటించాలి.

5. వ్యాధి నియంత్రణ

నీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలి.

చేపలకు అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే నిపుణుల సలహా తీసుకోవాలి.

పోషకాహారం లోపం లేదా నీటి కాలుష్యం వల్ల వచ్చే వ్యాధులను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి.

6. సంక్షిప్త కాలంలో అధిక దిగుబడి కోసం

మోనో-సెక్స్ (పురుష లింగం ఉన్న) కొర్రమీను చేపల పెంపకం చేయడం ఉత్తమం.

4-6 నెలల్లో మార్కెట్‌కు సరఫరా చేసేంత బరువు పెరిగేలా చూడాలి.

అధిక పోషకాలు కలిగిన ఫీడ్, సరైన నీటి



నిర్వహణ వల్ల అధిక లాభం పొందొచ్చు.

7. మార్కెటింగ్ %ం% లాభదాయకత

చేపలు మార్కెట్ బరువు (500-800 గ్రాములు) వచ్చే సరికి సరైన ధరకు విక్రయించాలి.

ప్రత్యక్ష మార్కెటింగ్, హోటళ్లతో ఒప్పందాలు, ఫిష్ ప్రాసెసింగ్ యూనిట్లతో ఒప్పందాలు చేసుకోవడం లాభదాయకం.

ముగింపు

కొర్రమీను చేపల పెంపకం సరైన ప్రణాళిక, నీటి నిర్వహణ, అధిక నాణ్యత గల ఆహారం వల్ల అధిక లాభాలను అందించగలదు. అనుభవజ్ఞుల సలహాతో సరైన విధంగా పెంపకం చేస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం పొందొచ్చు.

# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన నాయకుడు

**సూర్య రెంజల్**

బోధన్ శాసనసభ్యులు, మాజీమంత్రి పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ నాయకుడు అబ్బోల్ల శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే స్వగృహంలో బోధన్ ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకుడు గతంలో కాంగ్రెస్ పార్టీలో సోషల్ మీడియా నాయకుడిగా కొనసాగాడని, తిరిగి కాంగ్రెస్ సొంత పార్టీకి గూటికి చేరడం జరిగిందని తెలిపారు. కలిసిన వారిలో బోధన్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తీక్ యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గైని కిరణ్, నాయకులు సురేష్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



# రక్తదాతలకు షబ్బీర్ అలీ అండ

- షబ్బీర్ అలీ జన్మదినం సందర్భంగా భారీ ఏర్పాట్లు
- జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్

**సూర్య కామారెడ్డి/బీబీపేట్**



తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి బహుమతిగా ఒక హెల్మెట్ పొందాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు 15 వ తేదీ శనివారం నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలో క్లాసిక్ గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ సలహదారు షబ్బీర్ అలీ జన్మదినం సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం వారికి బాసటగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారన్నారు. హెల్మెట్ దరించక చాలా మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని రక్తదానం చేసిన ప్రతి రక్తదాతకు షబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతిగా అందిచే హెల్మెట్ రక్షణ కవచంలా ఉపయోగపడనుందన్నారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ జన్మదినం సందర్భంగా తలసేమియా బాధిత చిన్నారులకు రక్తం, రక్తదాతలకు హెల్మెట్ అందించే కార్యక్రమంతో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ప్రజలకు అండగా నిలుస్తున్నారని ఇదే నిదర్శనమన్నారు. యువత పెద్దఎత్తున రక్తదానం చేసి హెల్మెట్ బహుమతిగా పొంది మెగా రక్తదాన శిబిరం విజయవంతం చేయాలని ఆయన కోరారు..

# మండల మరియు నియోజకవర్గాలలో ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ వి.విక్టర్

**సూర్య కామారెడ్డి**




మండల, జిల్లా ప్రాదేశిక నియోజక వర్గాల ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గాలకు, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గాలకు జరిగే ఎన్నికలు సమర్థవంతంగా ఎన్నికల నియమావళి మేరకు ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. రిటర్నింగ్ అధికారులకు, సహాయ రిటర్నింగ్ అధికారులకు అందజేసిన రూల్స్ పుస్తకాలను చదవాలని, ఎన్నికల నియమ నిబంధనల మేరకు ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, ఉపసంహరణ, అప్పీలు, తదితర విషయాలను శిక్షణలో తెలుసుకోవాలని అన్నారు. ఈ శిక్షణ లను మాస్టర్ ట్రైనర్ ఇవ్వడం జరుగుతున్నదని , ఏమైనా సమస్యలు ఉంటే నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఈ శిక్షణలో జడ్పీ సీఈవో చందర్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# విధాన సభలో ప్రశ్నించే గొంతుకలు బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

- పార్లమెంట్ సభ్యులు జాతీయ ఓబీసీ సంఘం అధ్యక్షులు లక్ష్మణ్

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యక్రమంలో టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ల సమావేశం శుక్రవారం నిర్వహించడం జరిగింది. కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డిలి హాజరైన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ ఓబీసి అధ్యక్షుడు లక్ష్మణ్ హజారయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డిలో కామారెడ్డి ఎమ్మెల్యేగా బీజేపీ పార్టీ అభ్యర్థి వెంకటరమణారెడ్డి గెలిచి చరిత్ర సృష్టించారన్నారు. తెలంగాణ లో ప్రజలు బీజేపీ పార్టీ వైపు ఉన్నారని, రాష్ట్ర సమగ్ర ఆభివృద్ధిని ఆలోచించి గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పాల్గొని ఓటుని వేయాలన్నారు. భారతదేశం లో ఉన్న ప్రజలందరూ ప్రధానమంత్రి మోదీ వైపు ఉన్నారన్నారు. మొన్నటి కేంద్ర బడ్జెట్ సమాజ అభివృద్ధి కోసం తోడ్పటైందన్నారు. మహిళలు స్వశక్తి కావాలని,చట్టసభలో రిజర్వేషన్లను ప్రకటించడం జరిగిందన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అద్యాపకులకి 12 లక్షల వరకు ఆదాయ పన్నును మాఫీ చేసిన ఘనత బీజేపీకి ఉందన్నారు. విధాన సభలో ప్రశ్నించే గొంతు ఎత్తడానికి బీజేపీ అభ్యర్థులయిన అంజిరెడ్డి, మల్క కొమురయ్యలను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షులు నీలం చిన్నరాజులు,ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి, నాయకులు శ్రీకాంత్, భరత్,నరేందర్, వేణు, బాలరాజ్, సురేష్, అనిల్, భూపాల్,ప్రవీణ్ రమేష్, సంపత్, ఓటర్ ఇంచార్జిల్లు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా మొగిలిపల్లి భూమేష్ గుప్తా ప్రమాణ స్వీకారం

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా మొగిలిపల్లి భూమేష్ గుప్తా శుక్రవారం రోజున ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి హాజరై నారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బాలకిషన్ గుప్తా పట్టణ అధ్యక్షులు మొగిలిపల్లి భూమేష్ గుప్తా తో పాటు వారి కమిటీ సభ్యులందరూ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మొగిలిపల్లి భూమేష్ గుప్తా మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలోని ఆర్యవైశ్యుల సమస్యల పట్ల తాను ముందుంటానని ఎవరికి ఏ సమస్య వచ్చినా ఆర్యవైశ్యులందరికి ఎల్లవేళలా నేను



అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు అంతే కాకుండా సీనియర్ సంఘ సభ్యులు ఆధ్వర్యంలో వారి సలహాలు సూచనలు తీసుకొని ముందుకు వెళ్తారని ఆయన అన్నారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు అలాగే జిల్లా కమిటీ ఆదేశాల మేరకు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి పిలుపునిచ్చిన పట్టణ ఆర్యవైశ్య సంఘం ముందు ఉంటుందని ఆయన తెలిపారు నన్ను ఏకగ్రీవంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ఆర్యవైశ్య సోదరులందరికీ పేరుపేరునా నా యొక్క ధన్యవాదాలు తెలియజేస్తున్నాను . ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి తో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహాసభ అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ కళా శ్రీనివాసరావు ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు యాద నాగేశ్వర్ రావు తో పాటు పట్టణ ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కార్యదర్శులు ఇతర సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**సూర్య- బిక్కనూర్**



ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను ఇప్పటికైనా నెరవేర్చాలని, మండలంలోని రామేశ్వర్ పల్లి మాజీ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు రైతులకు రుణమాఫీ, రైతు భరోసా చెల్లిస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు అర్హులైన రైతులకు రుణమాఫీ కాలేదని, ఇటీవల రైతు భరోసా ప్రభుత్వం విడుదల చేసిన అందులో వ్యవసాయం సాగు చేసుకుంటున్న భూములకు రెండు ఎకరాలు ఉంటే కేవలం 4 వేలు మాత్రమే వేశారని, మిగిలిన డబ్బులు ఎప్పుడు వేస్తారని ప్రశ్నించారు. ఇటీవల మద్యం ధరలను విపరీతంగా పెంచిన ప్రభుత్వం రైతులకు కనీస మద్దతు ధర పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, లేనిచో ప్రజా ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. రైతు భంరోసాను పంటలు సాగు చేసుకుంటున్న రైతులందరికీ వెంటనే వారి ఖాతాలో డబ్బులు జమ చేయాలని, ఇప్పటికే 14 నెలలు గడుస్తుందని ఆయన చెప్పారు

## చిత్ర బృందాన్ని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్‌పల్లిలో కొనసాగుతున్న ఐబీఎం ప్రొడక్షన్ బ్యానర్ లో నిర్మిస్తున్న చలనచిత్ర బృందాన్ని శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దర్శకుడు భాను శంకర్, హీరో హీరోయిన్లతో పాటు నిర్మాత చిత్ర బృందాన్ని సన్మానించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ నాగర్తి భూమ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో సందేశాత్మక చిత్రాన్ని నిర్మిస్తున్న చిత్ర బృందానికి తమ పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగర్తి పోతి రెడ్డి,బిఅర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అనంత్ గౌడ్, సొసైటీ డైరెక్టర్ పైతరి స్వామి,నాయకులు దాసరి నర్సింలు,పెద్దోళ్ల రవీందర్, తేలు రాజ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పుల్వామా అమరులకు నివాళిగా ఆటో కార్మికుల ర్యాలీ

**సూర్య- బిక్కనూర్**



పుల్వామాలో దేశ రక్షణ కోసం పోరాటం చేసి అమరులైన సైనికులకు నివాళులు అర్పిస్తూ శుక్రవారం ట్రాలీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని ఎస్సై ఆంజనేయులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశాన్ని రక్షిస్తున్న జవాన్లకు ప్రతి ఒక్కరూ రుణపడి ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

## ఫిబ్రవరి 14 చీకటి రోజు..!!!

**సూర్య-ముప్కాల్**

జమ్మూకాశ్మీర్ లో పాక్ ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 40 మంది జవాన్లు వీరమరణం పొందారు. ఇట్టి రోజును "పుల్వామా" రోజు అనగా చీకటి రోజుగా అభివర్ణించారు. ఈ సందర్భంగా అమరులైన జవాన్లకు ముప్కాల్ మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు సాయంత్రం నివాళులు అర్పించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం వహించారు. ఈ కార్యక్రమంలో ముప్కాల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల నర్సయ్య, ఎస్ఐ రజినీకాంత్, సభ్యులు చాకు లింగం, ముస్కు రాజేశ్వర్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు సిద్ధ రమేష్, మునిరొద్దీన్, శ్రీధర్, రఫీ, మాజిత్ తదితరులు పాల్గొన్నారు.

## టోల్ ప్లాజా వద్ద లోకల్ వాహనాలకు మినాయింపు ఇవ్వాలి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులోని 44వ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా వద్ద లోకల్ ట్రాలీ ఆటో, తుఫాన్ ఇతర వాహనాలకు ఫీ కట్టకుండా మినాయింపు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం టోల్ ప్లాజా యాజమాన్యానికి లోకల్ తుఫాన్ అసోసియేషన్ అండ్ ట్రాలీ ఆటో టాక్సీ వెహికల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ విషయాన్ని టోల్ ప్లాజా కాంట్రాక్టర్ కు వివరిస్తామని సిబ్బంది చెప్పారు. దీంతో యూనియన్ సభ్యులు ఒక్కరోజు గడువులో తమకు సమాచారం ఇవ్వాలని, లేనిచో లోకల్ వాహనదారులతో కలిసి టోల్ ప్లాజా వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లోకల్ తుఫాన్, ఆటో ట్రాలీ యూనియన్ సభ్యులు ఉన్నారు

## ప్రారంభమైన అపురూప శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**సూర్య మాక్లూర్**



మండలంలోని అడవి మామిడి పల్లి గ్రామంలో శ్రీ అపురూప వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల ప్రారంభం సందర్భంగా మూలవిరాట్ కు అభిషేకం,అలంకార సేవా, తిరువారధనం పూర్తి చేశారు.సాయంత్రం 6:00 గంటలకు శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం,విశ్వక్సేవ ఆరాధన, వాసుదేవ పుణ్యాహవచనం,రక్షా బంధనం, మృత్స్య గాహనం, అంకురార్పణ,గరుడ పట ఆదివాసం,తీర్థ ప్రసాద గోష్ట పూర్తి చేసి పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఆలయ చైర్మెన్ అమృత లత,రామ దేవి, ప్రభ, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి,గడుగు గంగాధర్,ప్రత్యేక పూజలు చేశారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని రాత్రి భక్తి గీతాలు,మహా మంగళ హారతి చేపట్టారు.అర్చకులు,భక్తులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల,టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించాలి

**-బిజెపి మండల అధ్యక్షుడు క్రాంతి కుమార్**

**సూర్య,లింగంపేట్**



పట్టభద్రుల,ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించాలని లింగంపేట్ బిజెపి మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతికుమార్ పట్టబద్రులకు అభ్యర్థించారు.ఆయన శుక్రవారం లింగంపేట్ మండలంలోని లింగంపల్లి ఖుర్దు గ్రామంలో ప్రచారం నిర్వహించారు.ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య,పట్టభద్రులు ఎమ్మెస్సీ అభ్యర్థి అంజిరెడ్డిలకు ఓటును వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్,పట్టణ అధ్యక్షుడు నరేష్,బిజెపి నాయకుడు వడ్ల ఎల్లేశం, లింగంపల్లి బూత్ కమిటీ అధ్యక్షులు భీమయ్య, స్వామి గౌడ్,సంతోష్,పోగు శ్రీను,దూదే నాయక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ పోలీస్ దాడిలో నాటు సారా స్వాధీనం

**సూర్య మోర్తాడ్**



మండల కేంద్రంలో గల ప్రోహిబిషన్ ఎక్సైజ్ పోలీసులు నిర్వహించిన దాడిలో నాటు సారా స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి, తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు స్టేషన్ ఇన్స్పెక్టర్ గుండప్ప శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వివరాల్లోకి వెళితే కమ్మర్ పల్లి మండలం ఇనాయత్ నగర్, సర్పంచ్ తండాకు చెందిన బనావత్ బంక్షి ఇంటిపై ఎక్సైజ్ పోలీసులు దాడి చేసి, ఇంట్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో ఒక్క లీటర్ నాటు సారా దొరకడంతో స్వాధీనం చేసుకొని, సంబంధిత వ్యక్తి బనావత్ బంక్షిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం తహసిల్దార్ ముందు బైండోవర్ చేసి, కేసు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ గుండప్ప ప్రకటనలో స్పష్టం చేశారు. నాటు సారా అమ్మిన తయారు చేసిన కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇన్స్పెక్టర్ గుండప్ప వెంట ఎస్సై మానస, సిబ్బంది మార్వాడి శంకర్, ఆర్. అశోక్, కళ్యాణీ లు ఉన్నారు.

## ఆరోగ్యం..పోషణ పట్ల మహిళలందరిని చైతన్యం చేయాలి

**- DRDO సయగాచిడ్**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



జిల్లాలో గల మహిళా సంఘా సభ్యులకు ఆరోగ్యం..పిల్లల పోషణ, పరిసరాలు పరిశుభ్రత,పారిశుధ్యం,రక్తహీనత, సమతుల ఆహారం తీసుకునేలా ,గర్భవతిగా తీసుకోవలసిన జాగ్రత్తలు మొద౯లగు అంశాలపై అవగాహన కల్పించాలని %ఖజూఎం%,సీసీ లకు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కోరారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం లో గల సమావేశ మందిరంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని సిబ్బందికి దిశ నిర్దేశం చేశారు, ఆదాయం పెరిగిన దానికి తగిన విధంగా ఖర్చులు పెరిగినా విధంగా జీవన శైలి లో మార్పులు ,మంచి ఆహారపు అలవాట్లు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ,మంచి ఆహారపు అలవాట్లు జీవన ప్రమాణాలను పెంచుతాయి అని,ఆరోగ్యమే మహాభాగ్యం గా మహిళలందరూ జీవించాలని కోరారు.ఈ శిక్షణ కార్యక్రమాల్లో అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్ ,రిసోర్స్ పర్సన్ లు గా %ణజూఎ% సాయిలు,శ్రీనివాస్ %ఖజూఎం% సరోజినీ,గంగాధర్ రాజేందర్ అన్ని మండలాలు ఏపీఎం లు,సీసీ లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా ఉపవైద్యాధికారి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వాసుపత్రిని జిల్లా ఉప వైద్యాధి కారి ప్రభు కిరణ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో ఓపి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఆస్పత్రిలో నీటి కొరత ఉందని సిబ్బంది చెప్పగా, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ తో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. అనంతరం వైద్య సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ నివారణ కోసం ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అవసరమున్న వారికి పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచే విధంగా వైద్య ఆరోగ్య సిబ్బంది కలసికట్టుగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి యెమిమా, ఇన్చార్జ్ వైద్యురాలు దివ్య, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, సూపర్వైజర్ రాజమణి, ఏఎన్ఎంలు, ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు

## వర్క్ ఫ్రం హెూమ్ ట్రాప్ లో మరొకరు..

**సూర్య- నవీపేట్**

సైబర్ క్రైమ్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఒక దిక్కు పోలీ సులు ప్రజలను చైతన్య పరుస్తున్నప్పటికీ అదే ప్రజలు సులువుగా డబ్బు సంపాదించాలని అత్యాశతో మోసగాళ్ల వలన చిక్కుకుంటున్నారు. రెండు రోజుల క్రితం జరిగిన సైబర్ క్రైమ్ మోసాలను మరువకముందే మరో ఘటన వెలుగులోకి వచ్చింది. కొత్తపల్లి గ్రామం గన్నవరం మండలం పశ్చిమగోదావరి జిల్లా ఆంధ్రప్రదేశ్ కు చెందిన గొల్లపల్లి జ్యోతి (33) రైల్వేలో ప్రైవేటు ఉద్యోగం నిమిత్తం మండల కేంద్రంలో గల రాంమందిర్ గల్లీలో నివాసం ఉంటున్నారు. ఆర్థిక పరిస్థితులు బాగోలేక ఏదైనా పనిచేద్దామని ఆలోచనతో ఈనెల 1న ఉదయం ఇన్స్టాగ్రామ్ లో రీల్స్ చూస్తుండగా వర్క్ ఫ్రం హెూం అని రావడంతో వారు పంపిన లింకును ఫాలో కావడంతో టెలిగ్రామ్ యాప్ లో కొంత డబ్బును జమ చేస్తే లాభం వస్తుం దని చెప్పడంతో ఈనెల 1న వారు చెప్పిన అకౌంట్ కు 1 వెయ్యి రూపా యలు పంపగా 1300 లాభం రావడంతో ఈనెల 2 న 5 వేలు, 3 వేలు, 2 వేలు, 20 వేలు, 4 వేల 500, 40 వేల 500 వారు తెలిపిన అకౌంట్ కు బదిలీ చేయడంతో నా అకౌంట్ బ్లాక్ అయిందని నమ్మించి నా ద్వారా అట్టి మొత్తం బదిలీ చేయించుకున్నారు. మరుసటి రోజు అనగా ఈ నెల 3న అకౌంట్ అన్ లాక్ చేయడానికి కొంత డబ్బు పంపమనగా 30వేలు 50వేలు 50వేలు 30వెలను ఇలా ఈనెల 4 వరకు మొత్తం 2లక్షల 35 వేల రూపాయలను వారి అకౌంట్ కు బదిలీ చేయగా ఇంకా డబ్బులు పంపమని చెప్పగా అనుమానం వచ్చి మోసపోయానని తెలుసుకొని 1930 కాల్ చేయగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని ఇట్టి విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్సై వినయ్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.